**భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**బాల్యంపై భరోసా అవగాహన సదస్సు**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 214 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 01 ఆగస్టు 2025


## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే

# తుది నిర్ణయం

**3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే**

**ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు**

**న్యూఢిల్లీ, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో పది మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ మిగతాది 2లో...






- 15 నెలల పాటు విచారించిన కమిషన్
- కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరులు విచారణ
- 115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక

# సమర్పణ

**హైదరాబాద్, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను మిగతాది 2లో...



## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

- కేంద్రంపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని మిగతా2లో...

### 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల కోసం

## సిద్ధమవుతాం: కెటిఆర్



**హైదరాబాద్, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. "తన పాంచ్ న్యాయ్‌లో పార్టీ మారిన ఎమ్మెల్యేను అనర్హులుగా పరిగణిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ.. సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. రాహుల్ గాంధీ, ఆయన పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి స్పీకర్ పదవిని ఉపయోగించరని నేను ఆశిస్తున్నా. ఈ మూడు నెలల సమయంలో రాష్ట్రంలోని 10 నియోజకవర్గాలలో ఉప ఎన్నికల మిగతా2లో...

### ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్

## పదవీకాలం

**జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు**






### భారత్-రష్యా బంధంపై

## ట్రంప్ విమర్శలు

**న్యూఢిల్లీ, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్-రష్యా బంధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. భారత్ వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. భారత్-రష్యా మిగతా2లో...

### నలుగురు కొత్త జడ్జిల

# ప్రమాణం

**ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**



**హైదరాబాద్, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీ ణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దా ల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహి యుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయ మూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమిం చాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోద ముద్ర వేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

### సిగాచి ప్రమాదంపై

## హైకోర్టులో పిల్

- ప్రభుత్వానికి నోటీసులు జారీ







### సుప్రీం తీర్పుపై నిపుణులతో

## చర్చించి నిర్ణయం

### ఎమ్మెల్యేల అనర్హ

## పిటిషన్‌పై తీర్పు

- స్వాగతించిన తెలంగాణ బిజెపి

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది. చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంలో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయిం పులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది. కాగా, బిఆర్ ఎస్ నుంచి గెలుపొందిన గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకా ష్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరిలు కాం గ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని సుప్రీంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. మొదట, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే లు పాడి కౌశిక్ రెడ్డి, కెవి వివేకానంద తమ పార్టీ తరఫున ఎన్నికై.. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు గ త ఏడాది నవంబర్ 22న తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు సూచించింది.

# భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# భారత్-రష్యా బంధంపై ట్రంప్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

మధ్య సన్నిహిత సంబంధాలు, అధిక వాణిజ్యం ఒప్పందాలపై తీవ్రంగా విమర్శించారు. భారత్-రష్యా లావాదేవీల గురించి తాను పట్టించుకోనని..రష్యాతో భారత్ ఏం చేస్తుందో తనకు అనవసరమని అన్నారు. అమెరికా చాలా ఎక్కువ సుంకాల కారణంగా భారత్ తో తక్కువ వ్యాపారం చేసిందని.. భారత్ సుంకాలు ప్రపంచంలో అత్యధికంగా ఉన్నాయని ట్రంప్ అన్నారు. తన సోషల్ మీడియా ట్రూత్ వేదికగా పోస్ట్ చేస్తూ.. "భారత్ రష్యాతో ఏమి చేస్తుందో నాకు ముఖ్యం కాదు. రెండు దేశాలు కలిసి తమ ఆర్థిక వ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయి. రష్యా-USA కలిసి ఎటువంటి వ్యాపారం చేయవు. దానిని అలాగే ఉంచుదాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల కోసం సిద్ధమవుతాం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం మేము మా పని మొదలుపెడతాం" అని కెటిఆర్ పేర్కొన్నారు. కాగా, పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

## జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



**హైదరాబాద్, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసిన ఈసి

**న్యూఢిల్లీ, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** 2025 ఉప రాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. జగదీప్ ధన్కడ్ రాజీనామా కారణంగా ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసినట్లు ఎన్నికల సంఘం గురువారం తెలిపింది. భారత ఉపరాష్ట్రపతిని రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు, లోక్ సభకు ఎన్నికైన సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నికుంటుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్టోరల్ కాలేజీ జాబితాను ఖరారు చేసినట్లు పోల్ అథారిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో ఎలక్టోరల్ కాలేజీ జాబితా అందుబాటులో ఉంటుంది. త్వరలో ఈ జాబితా ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం తెలిపింది. తన పదవీకాలం ఇంకా రెండు ఏళ్లు ఉన్నా.. కొంత ముందుగానే జూలై 21న జగదీప్ ధన్కడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించ నున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

- ప్రభుత్వానికి నోటీసులు జారీ



**హైదరాబాద్, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు. ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

# సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

**హైదరాబాద్, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించ డంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయా నికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంచ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.



# మద్యం కేసులో దొరికిన డబ్బు డిపాజిట్

- సిట్‌ను ఆదేశించిన ఎసిబి కోర్టు

**విజయవాడ, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు- కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.

# ఎన్డీఎకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

**చెన్నై: జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే మాజీ కోఆర్డినేటర్ ఓ పన్నీరుసెల్వం.. ఎన్డీఏ కూటమితో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నారు. ఎన్డీఏ నుంచి వీడిపోతున్నట్లు ప్రకటించారు. ఈ మార్పు చోటుచేసుకోవడానికి పూర్వం.. ఇవాళ ఉదయం తమిళనాడు సీఎం స్టాలిన్‌తో పన్నీరుసెల్వం భేటీ అయ్యారు. చెన్నైలోని థియోసోఫికల్ సొసైటీలో స్టాలిన్ మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో ఆయన్ను పన్నీరుసెల్వం కలిశారు.

# రష్యాలో మరోసారి భారీ భూకంపం

**న్యూఢిల్లీ, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** రష్యాలో మరోసారి భారీ భూకంపం సంభవిం చింది. కురిల్ ఐలాండ్‌లో గురువారం భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. నిన్న కమ్‌చట్కా ద్వీపకల్పంలో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అదే ప్రాంతానికి 200 మైళ్ల దూరంలో తాజాగా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వరుస భూకంపాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే, తాజా భూకంపం కారణంగా ఎలాంటి సనామీ హెచ్చరికలూ జారీ కాలేదు.

# ఎమ్మెల్యేల అనర్థ పిటిషన్‌పై తీర్పు

- స్వాగతించిన తెలంగాణ బిజెపి



**హైదరాబాద్, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతించింది. ఈ తీర్పను తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు- చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీ-లు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

## సకల కళల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో
# కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

**పరకాల, జులై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాలలో ఎఫ్ జె ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సకల కళల పరిరక్షణ JAC జిల్లా జిల్లా సభ్యులు సీనియర్ కళాకారులు అక్బర్ పాష ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా, కళాకారుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సకల కళల పరిరక్షణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ దేశ్పాండే కళాకారులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధ కళాకారులకు పెన్షన్ మంజూరి చేయాలని వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్నీ కోరారు. కలలను నమ్ముకొని కళాకారులు జీవనం సాగిస్తున్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు ఉచిత బస్సు సౌకర్యం హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సకల కళాకారులను ప్రచారం కోసం వాడుకోవాలని



ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పరకాల అంటేనే ఒక చారిత్రకమైన ప్రాంతమని హనుమకొండ జిల్లాలో జాతీయ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన కళాకారులున్నారని వారి శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నెహ్రూ బాల భవన్ లకు అత్యధిక నిదులిచ్చి పటిష్టం చెయ్యాలని అన్నారు. చిన్నారి విద్యార్థులకు కళలపట్ల సాంస్కృతి పట్ల భావితరాలకు మన ప్రాచీన కళల కోసం ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు. సమావేశం అనంతరం మురళీధర్ దేశ్పాండే గారికి ,వలస సుభాష్ చంద్రబోస్ కి కళాకారులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు పాడిన పాటలు అలరించాయి. ఈ సమావేశంలో పెం చల రాజేందర్ దండు చక్రపాణి సమ్మయ్య ఐలయ్య కళల కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారం రావాలంటే పోరాటం తప్పదు





- జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్

**పరకాల, జులై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామ కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బీసీలకు రాజ్యాధికారం రావాలంటే మనమంతా ఏకతాటిపై ఉండి ఏకం కావలసిన అవసరం ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీసీల సత్తా చాటాలని మల్లేశం గౌడ్ అన్నారు. కమిటీ అధ్యక్షులు కోడెల సతీష్ ఉపాధ్యక్షులు రాపర్తి శ్రీధర్ కాసగాని సాయికుమార్ ప్రధాన కార్యదర్శి చిర్ర హరీష్ కార్యదర్శులు రాస రాజేష్, Md.హుస్సేన్ కోశాధికారి గోపరాజు లింగస్వామి కార్యవర్గ సభ్యులు దొమ్మటి భద్రయ్య చిర్ర భద్రయ్య ఏదునూరి లింగయ్య దానం ఓదెలు కొయ్యల అనిల్ కుమార్ కొయ్యలరమేష్ తడక పూర్ణచందర్ కొక్కుల శ్రీనివాస్ దొమ్మటి రమేష్ చిర్ర రాజయ్య చిర్ర సాంబయ్య కోడల భాస్కర్ కోడల రాజేందర్ ఎలగందుల విష్ణు చిర్ర వివేక్ వర్ధన్ తడక శ్రీనివాస్ చిర్ర ప్రశాంత్ గాజర్ల యల్లేశ్వర్ బీసీ సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ జన్మదిన వేడుకలు



శివాజీ యూత్ నాయకులు రక్తదానం




**పరకాల, జులై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** శివాజీ యువ సేన గౌరవ అధ్యక్షుడు , మాజీ కౌన్సిలర్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి.జయంత్ లాల్ జన్మదిన సందర్భంగా శివాజీ యువ సేన నాయకుడు వెనిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సిబ్బందితో కలిసి రోగులకు పండ్లు మరియు బ్రేడ్లను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక బ్లడ్ బ్యాంక్‌లో శివాజీ యూత్ నాయకులు రక్త దానం చేశారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ లో సుమారు 150 విద్యార్థిని విద్యార్థులకు 150 రూపాయల విలువ గల ఎగ్జామ్ ప్యాడ్, లాంగ్ నోట్ బుక్ మరియు రెండు జతల పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జయంత్ లాల్ మాట్లాడుతూ విద్యార్థుల కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు ,అదే విధంగా పదవో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు తన వంతు సహాయంగా నగదు బహుమతి అందిస్తానని చెప్పారు. నా జన్మదిన సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శివాజీ యువసేన నాయకులకు సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ,బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి మరియు గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన నాయకులు విని శెట్టి రాజేష్ ,మరాఠి నర్సింగరావు ,ఎండి కాసిం ,జిల్లాల రాజకుమార్ ,పున్నమి అశోక్ ,పున్నమి అర్జున ,పున్నమానంద్ ,ఎం శివప్రసాద్ ,బి రాజు ,సంగం రామకృష్ణ ,మరియు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# నక్సలైట్ల.పేరుతో ఒక లేఖను సృష్టించి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- చిట్యాల సిఐ మల్లేష్

**చిట్యాల, జులై 31 (పీసీడబ్ల్యూ న్యూస్):** రేగొండ మండలం రంగయ్యపల్లి, గ్రామానికి పల్లెపాటి గోపాల్ రావుమద్యం తాగుడికి మరియు పేకాటకు బానిసై ఖర్చులు ఎక్కువ అయ్యి అడ్డదారిలో పైసలు సంపాదించాలని ఉద్దేశంతో నక్సలైట్ల పేరుతో తనే ఒక లేఖను సృష్టించి 10 రోజుల క్రితం చిట్యాల మండలంలోని శాంతినగర్ సమీపంలోని లక్ష్మీనరసింహ రైస్ మిల్ కి వెళ్లి ఓనర్. శేకరయ్యను కలిశాడు. మావోయిస్టు పార్టీ వారు ఇచ్చినట్లుగా ఒక ప్యాకింగ్ చేసిన కవర్ని అందించగా శేకరయ్య ఆ కవర్ని చించి అందులోని మావోయిస్టు వారు రాసినట్లుగా. పల్లెపాటి గోపాల్ రావు రాసిన విషయాన్ని చదవగా పార్టీ యొక్క ఆదేశానుసారం మీరు పార్టీ కోసం 25 లక్షల రూపాయలను పార్టీకి కి చందా రూపకంగా మీ యొక్క కెపాసిటీకి తగ్గట్లు డబ్బులు ఇవ్వాలని చెప్పి ఆ లేఖలో కోరడం జరిగింది. మరియు ఇప్పటికిప్పుడు ఒక లక్ష రూపాయలను ఇవ్వాలని లేకపోతే చంపేస్తానని బెదిరించాడు. అలాగే. 25 లక్షల రూపాయలను వారం రోజుల్లో ఇవ్వని మీరు ప్రాణలతో ఉండరని శేఖరయ్యతో చెప్పి హెచ్చరిస్తూ భయపెట్టినాడు ఇట్టి విషయం గురించి శేఖరయ్య. చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా,పక్కా సమాచారము. డబ్బులు తీసుకుందామని గోపాల్ రావు తన ద్విచక్ర వాహనం పై లక్ష్మీనరసింహ రైస్ మిల్లు కి వెళ్ళే టైంలో కైలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద పోలీసు వారు వాహన తనిఖీ చేస్తూ గోపాల్ రావు నీ పట్టుకొని తమదైన శైలిలో విచారించగ నిజం ఒప్పుకున్నాడు. తదుపరి రిమాండ్ కు తరలించడం జరిగిందని చిట్యాల. సి ఐ మల్లేష్ తెలిపారు. ప్రజలు ఇటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని నక్సలైట్ లేదా మావోయిస్టుల పేరుతో గానీ ఎవరైనా చందాల వసూళ్లకు పాల్పడితే నిర్భయంగా పోలీస్ ల దృష్టికి తీసుకు రావాలని కోరారు.



# బాల్యంపై భరోసా అవగాహన సదస్సు



**ఏటూరునాగారం, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** కేజీబీవీ ఏటూరు నాగారం పాఠశాల యందు బాల్యం పై భరోసా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా బి. రాణి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్‌కౌన్సిలర్ ములుగు, స్రవంతి హబ్ జనరల్ స్పెషలిస్ట్, ఏ మౌనిక. సఖి సంరక్షణ కార్యకర్త పాఠశాలను సందర్శించి పిల్లలకు బాల్య వివాహాలు, పోక్సో చట్టం బాల్యం పై భరోసా మొబైల్ ఫోన్లను వాడడం వలన జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఒకవేళ మీ పరిధిలో బాల్యవివాహాలు గాని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, మహిళలపై అఘాయిత్యం చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించవలసిందిగా వారు తెలియజేశారు. టోల్ ఫ్రీ నెంబర్ 108,102,104,1098,181.

# భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నోటీసులు జారీ, వాటి పరిష్కారానికి చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వోలతో కలిసి ఆర్డీవో, తహసీల్దార్లతో సమీక్షించిన కలెక్టర్



**హన్మకొండ జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, ఆన్లైన్ చేసిన వెంటనే దరఖాస్తు దారులకు నోటీసులు జారీ అనంతరం విచారణ చేసి వాటి పరిష్కారానికి తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నోటీసులు జారీ, వాటి పరిష్కారానికి చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వోల తో కలిసి ఆర్డీవో, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, ఇంకా ఎన్ని చేయాల్సి ఉన్నది, ఆన్లైన్ చేసిన దరఖాస్తులలో పరిష్కారం ఇప్పటి వరకు ఎన్నెన్ని పరిష్కరిస్తారని తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయాల లో అదనపు సిబ్బందిని కేటాయించడం జరిగిందని, దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అవసరమైన చోట్లా ఇంకా అదనపు సిబ్బందిని తహసీల్దార్ కార్యాలయాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు అదేవిధంగా గౌరవెల్లి ప్రాజెక్ట్ కు భూసేకరణ, పరిహారం చెల్లింపు గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్ వేతనాల పెంపు హర్షనీయం

- ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర అధ్యక్షులు ఎం. నర్సింహ్మా, ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా






**హన్మకొండ జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్ కు ప్రభుత్వం వేతనాలు పెంచడం పట్ల ఏఐటియుసి హర్షం వ్యక్తం చేసింది. బస్తీ దవాఖానాల్లో చాల కాలంగా దాదాపు 500 మంది సపోర్టింగ్ స్టాఫ్ తమ విధుల్ని నిర్వహిస్తున్నారని, వీరికి ప్రస్తుతం రూ. 8800 మాత్రమే వేతనాలు చెల్లిస్తుండగా, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం జీవో నెంబర్ 60 ప్రకారం రూపాయలు 15,600 లకు పెంచడం హర్షనీయమని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. నర్సింహ, నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు. బస్తీ దవాఖానలు నడవడంలో సపోర్టింగ్ స్టాఫే క్రియాశీలక పాత్ర అని, వీరిని జీవో నెంబర్ 60 లోకి తీసుకు రావడంతో మరింత మెరుగైన సేవలు చేయడానికి అవకాశం ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం పి ఆర్ సి విడుదల చేసిన సందర్భంలో జీవో నెంబర్ 60ని తీసుకురావడం జరిగిందని, ఈ జీవోలో కూడా అనేక అవకతవకలు జరిగాయని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ఔట్సోర్సింగ్ గైడ్లెన్స్ ఉన్నప్పటికీ వాటిని గత ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో పి.ఆర్.సీ నీ విడుదల చేసే సందర్భంలో వీరికి రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, సీ.పి.ఓ.పద్మజ కి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి, కుటుంబ కుటుంబ సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ సర్వే సంగీత సత్య నారాయణ మేడంకి ఏఐటియుసి రాష్ట్ర నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి...





**కరీంనగర్,జూలై31(పీసీడబ్ల్యూ న్యూస్):** రైల్వే నుండి స్ట్రక్చరల్ డిజైన్ మరియు డ్రాయింగ్స్ మొన్న మార్చి వరకు పూర్తి కాకపోవడానికి అలసత్వానికి మరియు నిర్లక్ష్యానికి భాద్యులు మీరు కాదా,భూసేకరణ కాకపోవడం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని బిజెపి రాష్ట్ర ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తుంది.ఆనాడు ఆర్వోబీ పనులు ప్రారంభించడానికి పోటా పోటీగా బిజెపి,బిఆర్ఎస్ నాయకులుశంఖుస్థాపన చేసింద్రు, ఇప్పుడు అదే బిఆర్ఎస్ నాయకుడు బిజెపి ముసుగు వేసుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడుమొన్న మార్చి వరకు స్ట్రక్చరల్ డిజైన్ మరియు డ్రాయింగ్స్ పూర్తి కాలేదు.కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ తెరవెనుక నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు.పనులు పరిశీలించి పనుల జాప్యానికి ఆధారాలు చూపించి అక్కడే మీడియాతో మాట్లాడిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ



**చిట్యాల, జులై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల.మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన చిట్యాల మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్. అయినా కుమారుడు బండి కిరణ్ ఇటీవల కాలంలో మృతి చెందగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు అల్లంరాజు పువ్వాటి వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు

## సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతికి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్, జులై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు గచ్చిబౌలిలోని ప్రధాన కార్యాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరంగల్ జిల్లా కేంద్రంలో బిజెపి రెండు రోజుల శిక్షణ శిబిరం

**యాదాద్రి జులై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ 2 రోజుల మండల మరియు డివిజన్ అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరం.ఈ ప్రశిక్షణ శిబిరం సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో ఏర్పాటు చేసిన శిబిరానికి గురువారం రోజు హాజరైన సూర్యాపేట జిల్లా, నియోజకవర్గ,మండలాల మరియు పట్టణ అధ్యక్షులు.



# కనీస వేతనం 26,వేలు ఇవ్వాలి కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి...

- పని గంటల పెంపును రద్దు చేయాలి
- టియుసిఐ ధర్నాలో నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, ఈసంపల్లి రాజేందర్ డిమాండ్




**గోదావరిఖని,జూలై31(పీసీడబ్ల్యూ న్యూస్):** బుధవారం రోజున ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టియుసిఐ రాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధనకై గోదావరిఖని సహాయకార్మిక శాఖ అధికారి కార్యాలయము ముందు ధర్నా నిర్వహించడం జరిగింది సహాయ కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగినధర్నాలో(టియుసిఐ) పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పూనుకుంటానని కనీస వేతనాల జీవోలను సవరిస్తామని ప్రకటించింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి మొండి చేయించింది పైగా 18 నెలల,తర్వాత కార్మిక శాఖ మంత్రి నియమించింది దీనిని బట్టి కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు షెడ్యూల్ జీవోలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించి విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలది అయితే కాంగ్రెస్ అధికారం వచ్చాక వీడియోను జత చేసి కనీస వేతనం ప్రకటించింది. కానీ 10 సంవత్సరాల కాలంలో పెరిగిన ధరలు ఇతర సమస్యలను పరిగణలోకి తీసుకోకుండా మొక్కుబడిగా ప్రభుత్వ జీవోలను విడుదల చేసింది. అవుట్ సోర్స్ ఉద్యోగులను ఏజెన్సీల, దోపిడికి గురిచేసింది. గతం కంటే గ్రామపంచాయతీ హాస్పిటల్, కేజీబీవీ తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగైదు నెలలైనా జీతాలు చెల్లించకుండా గోసపెడుతున్న పరిస్థితి ఉంది. అన్ని నెలలు జీతాలు లేకుండా కార్మికులు ఎలా పనిచేస్తారని అవగాహన లేకుండా ప్రభుత్వం ఉండడం సోచ నీయమన్నారు.ఇప్పటికైనా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని గంటలు పెంచే 282 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శంకర్, పి నాగభూషణం, జిల్లా సహాయ కార్యదర్శి బుసిపాక దేవయ్య, గూడూరి వైకుంఠం, కల్వల రాజమల్లు జిల్లా నాయకులు చిలుక రాజు, ధర్మాజీ నరసయ్య, రాజన్న, నాని,లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్‌లు దోహద పడుతాయి

- తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్ట్









**హన్మకొండ జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దోహద పడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామూనూర్ వేదికగా ఎర్పాటు రెండవ తెలంగా పోలీస్ డ్యూటీ మీట్ ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్త, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్, ఈ డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు జరగనున్న ఈ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంతెలిజెన్స్, యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీఅండ్‌టి, అక్టోపస్, గ్రే హౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకు పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్, కంప్యూటర్, డాగ్ స్క్వాడ్, ప్రోపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా ఈ పోటీల్లో పాల్గోన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడలో ముఖ్య అతిధి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గోన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేస్తూ దేశంలో నేర దర్యాప్తు తో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించ దగ్గ విషయమని మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరిచి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తూన్నాని మీరందరి పై నమ్మకం వుంది. మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్ లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68 వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్ గా తెలంగాణ ఘనత సాధించిందని ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణ పై వివరించారు. సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్‌కుమార్, షేఖ్ సలీమా, రాజ మహేంద్రనాయక్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ, కమాండెట్లు రాంకు మార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పథకాలు అందించడమే కాదు వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- ప్రణాళికతో సంభందిత అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**హన్మకొండ జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** గురువారం జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా, డిఆర్డీఏ, క్రీడ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.మహిళలు, పిల్లల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ ల్లో పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యా, గర్భిణీలకు, బాలింతలకు, మిషన్ వాత్సల్య, శిశు సంరక్షన కేంద్రాల నుండి అందుతున్న సేవలు,బాల్య వివాహాల నిర్ములన, పోషన్ అభియాన్, బేటి బాచావో బేటీ పడావో, చైల్డ్ హెల్ప్ లైన్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసావాలు, తదితర కార్యక్రమాల అమలు తీరును ప్రాజెక్టుల వారిగా కలెక్టర్ కూలం కషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ ల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల సంరక్షణ, బాల్య వివాహాల నివారణ పై సమీక్షించి ప్రణాళిక ప్రకారం స్నేహ క్లబ్ లు, విద్యాశాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సమన్వయంతో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో వంద శాతం ముఖ గుర్తింపు విధానం ద్వారా హాజరు జరగాలన్నారు. క్షేత్ర స్థాయిలో పథకాల పర్యవేక్షణ పై ఆయా ప్రాజెక్టుల అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. పిల్లల బరువు తీయటంలో నిర్లక్ష్యం వహించ కూడదని ఏలాంటి లోపాలు ఉంటే చర్యలు తప్పవన్నారు.సఖి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ సమీక్షిస్తూసఖి కేంద్రాలు మహిళల హక్కులను రక్షించే, వారి భద్రతను మరియు స్వతంత్రతను పెంపొందించే గొప్ప మార్గమని, ఇవి మహిళలు ఏదైనా సమస్యకు గురైనప్పుడు "ఒకే చోట అన్నీ" (వన్ స్టాఫ్) గా వ్యవహరిస్తాయని, ఈ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోనేలా మహిళల్లో అవగాహన, చైతన్యం కల్పించాలని కలెక్టర్ కోరారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాల పై దృష్టి సారించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా తీసుకున్న సంగెం మండలం గుంటూరుపల్లి, రాయపర్తి లలో భవన నిర్మాణాలు త్వరితంగా చేపట్టాలని ఆదేశించారు.జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఆర్డీఓ కౌసల్యా దేవి, డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్పలైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయ కర్తలు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమంలో ముందుంటా: దారం వెంకటేష్ గుప్తా



**ఉప్పల్,జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** వెంకట్ రెడ్డి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దారం వెంకటేష్ గుప్తా ఎన్నికైన సందర్భంగా వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి సేవా కార్యక్రమాల్లో ముందుండే వెంకటేష్ గుప్త కు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు సంఘం పెద్దలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, ఎవరికైనా ఆపద ఉందంటే తన పనిని వదులుకొని సహాయం చేయడంలోను వెనకాడని వెంకటేష్ గుప్తా సేవలను గుర్తించి వెంకట్ రెడ్డి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నియమించినందుకు సంఘం పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దారం వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ సంఘం అభివృద్ధిలో ముందుంటానని, నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెంకట్ రెడ్డి నగర్ అభివృద్ధి కార్యక్రమంలో ముందుంటానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీసరి శంకర్, అసోసియేషన్ సభ్యులు అనిల్ గౌడ్, మల్లేష్ గౌడ్, గడ్డం వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్ష సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ దీపక్, సురేష్ లతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. హైబ్రిడ్ అన్యూనిటీ మోడ్ విధానం ద్వారా మంజూరు అయిన రోడ్లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కి అధికారులు వివరించారు. పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సంగారెడ్డి నియోజకవర్గం లోని పదిహేను రోడ్లకు 50.08 కిలోమీటర్ల మేరా మొదటి దశలో రోడ్లు మంజూరు అయ్యాయి. గతంలో ఎస్ డి ఎఫ్, ఎమ్ ఆర్ ఆర్ మంజూరు అయ్యి ఇంకా మిగిలిపోయిన పనులను హమ్ పద్ధతిలో పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులను కోరారు. నియోజకవర్గంలో HAM ద్వారా మంజూరు అయిన రోడ్లు వివరాలలో మోమిన్ పెట్ పి డబ్ల్యూ డి రోడ్ నుండి సదాశివపేట, సిద్దాపూర్ మీదుగా అనంతసాగర్ పి డబ్ల్యూ డి రహదారి వరకు. ఎన్. హెచ్ 65 నుంచి అరూర్ మీదుగా మిర్గిపేట్ వరకు. సదాశివపేట నుండి వెంకటాపూర్ మీదుగా మాచిరెడ్డిపల్లి ఆర్, బి రహదారి వరకు. అనంతసాగర్ పి డబ్ల్యూ డి రోడ్డు నుండి రేజింతల్ మీదుగా సదాశివపేట వరకు. పి డబ్ల్యూ డి రోడ్డు నుండి ఎదుర్గ్గాడెం, గొల్లపల్లి నుండి పరమేశ్వర గుట్ట వరకు, పి డబ్ల్యూ డి రోడ్డు నుండి కొండాపూర్ మండల్ పరిధిలోని నాగసాన్ పల్లి గ్రామం వరకు బైపాస్ ఎన్ హెచ్ 65 నుండి చిమ్నాపూర్ మీదుగా ఎస్.ఎన్.ఎ పి డబ్ల్యూ డి రోడ్డు వరకు. సంగారెడ్డి నుంచి తాళ్ళపల్లి వరకు, శంకర్ పల్లి పి డబ్ల్యూ డి రోడ్డు నుండి చేర్యాల వరకు, మామిడిపల్లి నుంచి గొల్లగూడెం తండా మీదుగా తునికిల్ల తండా వరకు, ఇస్మాయిల్ ఖాన్ పెట్ పి డబ్ల్యూ డి రోడ్డు నుండి ఎర్దనూర్ వరకు, శంకర్ పల్లి పి డబ్ల్యూ డి రోడ్డు నుండి కలివేముల చెర్లగూడెం పి డబ్ల్యూ డి రోడ్డు వరకు, మారేపల్లి నుండి CH. కోనాపూర్ వరకు, ఇంకా మిగిలిన రోడ్డు పనులను HAM ద్వారా రెండో దశలో పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రెండవ దశలో మలపాడు, ఏటిగడ్డ సంఘం బొబ్బిలిగామా, ఎల్లారం, ఎంకేపల్లి నుంచి ఆత్మకూరు, నిజాంపూర్ నుంచి కోల్కర్, పొట్టిపల్లి నుండి ఆత్మకూరు, పెద్దాపూర్ నుండి వెల్టూర్ గ్రామ పరిధిలోని ఎల్లమ్మ గుడి నుంచి ఎస్ సి కాలనీ వరకు పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తి చేయాలి. ముబారక్ గ్రామ పరిధిలో చేర్యాల నుంచి ఇంద్రకరణ్ , ఇంద్రకరణ్ నుంచి ఓ డి ఎఫ్ రోడ్డు పనులు రెండో దశలో పూర్తి చేయాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

# శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ లో గల శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, సమాజంలో శాంతి, శ్రేయస్సు, ప్రజల సంక్షేమానికి ఇలాంటి దేవాలయాలు స్ఫూర్తిగా నిలుస్తాయి. అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

# చిన్న చింతకుంట గ్రామైక సంఘం కార్యాలయంలో జెండర్ కార్యచరణపై సమీక్షా సమావేశం

- జెండర్ ద్వారా మహిళలు సమస్యలుపరిష్కరించుకోవాలి
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మెదక్ జిల్లా సి.హెచ్. శ్రీనివాసరావు



**మెదక్ జిల్లా, జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని చిన్నచింతకుంట గ్రామైక్య సంఘం కార్యాలయంలో జెండర్ అనే అంశంపై చిన్న సంగం స్థాయి గ్రామ సంఘం స్థాయిలో మహిళలకు వచ్చిన సామాజిక సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారు, అనే అంశంపై పరిశీలన, అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సి. హెచ్. శ్రీనివాస్ రావు, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒక చిన్న సంఘంలో వచ్చిన సమస్యను ఆ సంఘంలో ఉన్న జెండర్ సఖి ద్వారా పరిష్కరించుకోవడానికి కౌన్సిలింగ్ ఇవ్వాలని అక్కడ కూడా సాధ్యం కానీచో గ్రామ సంఘం స్థాయిలో ఉన్న సోషల్ యాక్షన్ కమిటీ ద్వారా పరిష్కరించాలని చివరగా మండల సమైక్య స్థాయి వరకు కూడా సమస్యలు తీసుకొచ్చి సత్వరమైన పరిష్కారం మహిళలకు కానీ చిన్నపిల్లలకి గాని అందించాలని సూచించారు. మన భవిష్యత్ తరాలకి నడవడిక రూపంలో ఆదర్శప్రాయాలుగా ఉన్నప్పుడే వారుమననుంచినేర్చుకుంటారు. కాబట్టి కుటుంబంలో ఉన్న పెద్దలు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా గొడవలు లేకుండా అన్యోన్యంగా ఉన్నప్పుడే అన్ని కుటుంబాలు సుఖశాంతులతో వెలసిల్లుతాయని భాషించారు. ఈకార్యక్రమాన్నిపరిశీలించడానికి కేంద్రం నుండి వచ్చిన ఎన్.ఎం.ఎం.యూ. ఆఫీసర్ నసీం ప్రత్యేకంగా సభ్యులతో సంభాషించి వివరాలు సేకరించడం జరిగింది. వారు చిన్న సంఘం గ్రామ సంఘం మండల సమాఖ్య స్థాయిలో సామాజిక సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పూర్తిగా సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు కి ఏ విధమైన సామాజిక సమస్య వచ్చినా జెండర్ సఖి వెంటనే స్పందించి సత్వరమే వారికి తగు పరిష్కారం చూపించే విధంగా సానుభూతితో ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ సరిత, మాట్లాడుతూ మహిళలందరూ సామాజిక అజెండా లోని అన్ని అంశాలపై చైతన్యవంతంగా పనిచేస్తూ ఆర్థిక అభివృద్ధితోపాటు సామాజిక అభివృద్ధి కూడా కంకణ బద్ధులై ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సి. హెచ్ శ్రీనివాస్ రావు గారితో పాటు సెంట్రల్ టీం సభ్యులు నసీం గారు, అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి స్టేట్ ప్రాజెక్టు మేనేజర్లు సరిత, లింగ గౌడ్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్, జిల్లా జెండర్ సభ్యులు చింతల లక్ష్మి ముక్తాబాయి, మండల సమాఖ్య అధ్యక్ష కోశాధికారులు సుమలత జ్యోతి ఏపిఎం మార్గం గౌరీశంకర్ సీసీ ప్రవీణ సి.ఎ. లు నాగరత్న లక్ష్మి గ్రామ సంఘం లీడర్లు పావని, మల్లికా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలకు మూలం తెల్ల రేషన్ కార్డు

**మహబూబాబాద్ జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్జీవోస్ కాలనీ 23 వ వార్డు చెందిన తక్కెళ్ళపల్లి శ్రీలత శ్రీనివాస్, సహస్ర, సాన్వి శ్రీ కుటుంబానికి గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పిల్లల చదువులకు సంక్షేమ పథకాలకు అన్నిటికీ రేషన్ కార్డ్ దే మూలం కావడం. ఈ కుటుంబం అన్నిటిని కోల్పోవలసి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పేద కుటుంబాన్ని గుర్తించి రేషన్ కార్డును మంజూరు చేయడం పట్ల కుటుంబ సభ్యులు చాలా ఆనందంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తక్కలపల్లి శ్రీలత శ్రీనివాస్ కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించిన వార్డు అధికారులు ఎస్ ప్రియాంక, బి యుగేందర్.

# సంగారెడ్డి జిల్లా ఎఎస్పీ సంజీవరావు పదవి విరమణ సందర్భంగా వారికి ఘనంగా సన్మానం

- పంబల్ల దుర్గాప్రసాద్ జిల్లా అధ్యక్షులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా అదనపు ఎస్పి గా సంగారెడ్డి జిల్లాలో బాధ్యతాయుతంగా ప్రజలకు సంపూర్ణ సేవలు అందించిన జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు పదవి విరమణ చెందడం జరిగింది, జిల్లా వ్యాప్తంగా వీరి సేవలను కొనియాడుతూ సంగారెడ్డి జిల్లా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్, సంఘం సభ్యులు ఏ ఎస్ పి సంజీవరావును శాల్వా పూలమాలతో అంబేద్కర్ గౌతమ బుద్ధ చిత్రపటాన్ని జ్ఞాపికను బహుకరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్, గౌరవాధ్యక్షులు బి. అశోక్ కుమార్, జిల్లా నాయకులు డాక్టర్ ప్రభుదాస్, ఆంజనేయులు, రమేష్, సురేష్, ఉదయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అభయ హస్తం, అండగా సిఎంఆర్ఎఫ్

- 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీకి చెందిన బిక్షపతి గత కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిక్షపతి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు.

# మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ 55వ జన్మదినం




- జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పేట్లు గ్లాసులు పంపిణీ





**సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ 55వ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధు మహేష్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, పాఠశాల సిబ్బంది ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఫార్మెటివ్ అసైన్ మెంట్ బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించడం జరిగిందని ట్రస్టు సభ్యులు తెలియజేశారు. ఈసందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు మధు మహేష్ విద్యార్థులకు పుస్తకాలు ప్లేట్లు వారి చేతుల మీదుగా పంపిణీ చేసి నా జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఈ సేవ చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్కులు అందించడం సంతోషంగాఉందని, అంతేకాకుండా మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, ఇంకా మరెన్నో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్ ప్రభుత్వ ఉన్నత పస్తశాల ప్రధానోపాధ్యా యులు రాజారత్నం, పీ.ఈ.టి. ఎం.ఏ. అబ్దుల్ ఉల్ హక్ ఖాన్ ఎం.ఆర్.సి. నగేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి

● జిల్లా పౌర సంబంధాల అధికారి,పి.రాజేంద్రప్రసాద్



**మహబూబాబాద్ జిల్లా జూలై 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు, వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు, జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారధులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, డప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కీ యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తిలు పాల్గొన్నారు.




# బిసి బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహారదీక్ష






● యుపిఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి

**ఖమ్మం, జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** బిసి బిల్లు సాధన కోసం ఆగష్టు 4,5,6,7 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎంఎల్సి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 72 గంటల పాటు నిరాహార దీక్షచేపడుతున్నట్లు యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుంటి మంజులారాణి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని బిసిలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బిసి బిల్లు కోసం కవిత నేతృత్వంలో అంతా ఐక్యమై ఉద్యమించనున్నట్లు తెలిపా రు. కవితక్క పోరాటాల ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆర్డినెన్స్ తెచ్చినట్లు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింల శాతం ఎంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో బిల్లు తెచ్చి కేంద్రంలో బిజెపితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కలిసి డ్రామాలాడుతోందన్నారు. బిసిలోని ఉపకులాల వృధ్య తగాదా పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఇంకెన్నాళ్లు బిసిలను మోసం చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే 42 శాతం బిల్లును ఆమోదించాలన్నారు. రిజర్వేషన్లు ఇచ్చే వరకూ కవిత అక్క నేతృత్వంలో పోరాడతామన్నారు. రిజర్వేషన్లు ఖరారయ్యాకనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిల్లు కోసం జరిగే 72 గంటల పాటు నిరాహారదీక్షలో బిసిలంతా పాల్గొని విజయవ ంతం చేయాలని కోరారు. అనంతరం 72 గంటల నిరాహర దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమా వేశంలో రాష్ట్ర నాయకురాలు ఎం.భారతి, జిల్లా నాయ కురాలు గట్టు కరుణ, యూత్ ప్రెసిడెంట్ నాగేందర్, నేతలు ఉదయ్‌కిరణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాత మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి



● అనుమతి లేకుండా ఇండ్లమధ్య మసీదు ఏర్పాటు బాధాకరం

● విలేకరుల సమావేశంలో బాధితుడు మహబూబ్ అలీ ఆవేదన

**ఖమ్మం, జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఖమ్మం నగరం 14వ డివిజన్ లోని గొల్లగూడెం బొడ్రాయి సెంటర్ లో ఇండ్లమధ్య నిర్మించబడిన పాత మసీదు స్థలంలో షాదీఖానా, ఉర్దూ మదర్శా, కమ్యూని టీహాల్ లాంటివి నిర్మించి ముస్లిం ప్రజలందరికి ఉప యోగ పడేవిధంగా చేయాలని గొల్లగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ ఆలీ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఆలీ మాట్లాడుతూ... ఖమ్మం నగరం 14వ డివిజన్ (గొల్లగూడెం) లోని బొడ్రాయి సెంటర్ లో ఇళ్ల మధ్యలో మా ఇంటిని అనుకోని ఉన్న పాత మసీదును తొలగించి అనుమతులు లేకుండా మాకు ఇబ్బంది కలిగే విధంగా మా ఇంటి వైపు పెద్ద పెద్ద కిటికీలను, మెట్లను నిర్మించడం వలన ఇంట్లో స్త్రీలు బయటికి వచ్చి స్వేచ్ఛగా పనిచేసుకోవటానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ మజీద్ స్థలం చాలా తక్కువగా ఉన్నదని భావించి ముస్లిం పెద్దలు, ముస్లిం ప్రజలు ఈ మజీద్ కు అతి సమీపంలో కేవలం 150 అడుగుల దూరంలో కొత్త మసీదును నిర్మించుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలో చేస్తున్నారన్నారు. మళ్లీ పాత మసీదు స్థలంలో అనుమతులు లేకుండా మా ఇంటిని అనుకోని మాకు ఇబ్బంది కలిగే విధంగా మసీదు నిర్మాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాత మసీదు ఉన్నప్పుడు మైకుల ద్వారా భారీ శబ్దాలతో ఆజా, శుక్రవారం భక్తి ప్రసంగాలు చేసేటప్పుడు మా ఇంట్లో పిల్లలు, వృద్ధులు, స్త్రీలు మేమంతా ప్రశాంతంగా ఉండలేక చాలా ఇబ్బందుల పాలై మానసికంగా, శారీరకంగా, గుండె జబ్బుల పాలై కష్టాలు పడుతు న్నామని బాధను వ్యక్తం చేశారు. ఈ మసీదును మా ఇంటి ఆనుకొని కనీస దూరం పాటించకుండా నిర్మించవద్దని కమిటీ వారిని ప్రాధేయపడ్డ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఖమ్మం నగర మునిసిపల్ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఈ విషయమై పిర్యాదు చేశామన్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి మా బాధను అర్థం చేసుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ఉప్పరిగూడెంలో రేషన్ కార్డుల పంపిణీ చేసిన తాహసిల్దార్ పున్నం చందర్



**మహబూబాబాద్, జులై 31 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండలంలోని ఉప్పరగూడెం గ్రామ పంచాయతీలో నూతనంగా వచ్చిన రేషన్ కార్డులను మండల తహసిల్దార్ పున్నం చందర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, మిగిలిన వారు ఆన్లైన్ చేయనివారు చేసుకోవచ్చని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఉప్పరగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలం ప్రభాకర్ రెడ్డి, రేషన్ డీలర్లు పిచ్చయ్య, కోమ నాయక్, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో ఘనంగా శివాలయ ఆలయం పునః ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమం

ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు



**తొర్రూర్ ప్రతినిధి, జులై 31(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని శివాలయం పున ప్రతిష్టాపన మహోత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పునః ప్రతిష్టాపన కార్యక్రమం సంప్రదాయబద్ధంగా ప్రారంభమైంది. ఆలయ పరిసర ప్రాంతం అందంగా అలంకరించబడింది. శివపార్వతుల విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం మహా హారతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూతొర్రూరులో ఇలాంటి పవిత్రమైన శివాలయం పునః ప్రతిష్టాపన కార్యక్రమం జరగడం ఆనందదాయకం. భక్తుల కోరికలు నెరవేరే పవిత్ర క్షేత్రంగా ఈ ఆలయం రూపుదిద్దుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యం, అభివృద్ధి కలగాలి అని వారు ప్రార్థించారు. అధ్యాత్మికతతో కూడిన ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో ధైర్యం, విశ్వాసం పెరుగుతుంది. సమాజంలో ఐక్యత, సానుకూలత విస్తరిస్తుంది. ఈ దేవాలయం పునః ప్రతిష్ఠాపనకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నా అభినందనలుఅని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు భక్తులు, గ్రామస్థులు, నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

# ది నెస్ట్ వృద్ధాశ్రమన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి

● వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి ● సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా కార్యదర్శి న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి జిల్లా




**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర, ఆదేశాల ప్రకారం ఈ రోజు ది నెస్ట్ వృద్ధాశ్రమన్ని,అమీనాపూర్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య, తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవాధికారసంస్థకార్యదర్శిబి.సౌజన్య, మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ బి.సౌజన్య, వృద్దులు, ది నెస్ట్ వృద్ధాశ్రమమం అధికారులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ ఈఈఈడీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ కుమార్ చిల్లపకి పీహెచ్.డి పురస్కారం

**హన్మకొండ జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వారంగల్ (కిట్స్)లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న పవన్ కుమార్ చిల్లపకి, జలంధర్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ (పీహెచ్.డి) డిగ్రీ పొందారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రకటించారు. ప్రెస్ నోట్ లో ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలియజేస్తూ, సి. పవన్ కుమార్ "డిజైన్ ఆఫ్ రిడ్యూస్డ్ స్విచ్ కౌంట్ అండ్ ఫాల్ట్ రెసిలియంట్ ఎబిలిటీ ఆఫ్ 7-లెవెల్ ఇన్వర్టర్" అనే శోధన గ్రంథాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఆయన పరిశోధన పని డా. ఎన్. కార్తిక్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు డా. ఎ. మధుకర్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, కిట్స్ వరంగల్ సారధ్యంలో పూర్తయ్యింది.సి. పవన్ కుమార్ అభివృద్ధి చేసిన 7-లెవెల్ ఇన్వర్టర్ తక్కువ స్విచ్‌లతో ఓపెన్ సర్క్యూట్ ఫాల్ట్ రెసిలియంట్ సామర్థ్యాన్ని కలిగి ఉంది, ఇది ఆఫ్-గ్రిడ్ అప్లికేషన్లకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది. ఈ విధమైన ఫాల్ట్-టాలరెంట్ ఇన్వర్టర్లు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ నిరంతరత, భద్రత మరియు సామర్థ్యాన్ని కల్పించడంలో కీలకపాత్ర వహిస్తాయి. వ్యవస్థను ఆపకుండా లోపాలను నిర్వహించే సామర్థ్యం వలన ఈ సాంకేతికత పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందించడంలో మరియు జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు సహాయపడుతుంది.ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు మరియు కెఐటీఎస్‌వ్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, ఖజాంచి శ్రీ పి. నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే మరియు కెఐటీఎస్‌వ్ అదనపు కార్యదర్శి వో. సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వాస్తవిక సమస్యలపై పని చేయడం గొప్ప విషయం అని అభినందించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, ఈఈఈడీ అధిపతి మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం. నరసింహారావు, అన్ని డీన్లు, అన్ని విభాగాధిపతులు, బోధన సిబ్బంది, సహాయక సిబ్బంది మరియు రసాయన శాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్వో డా. డి. ప్రభాకర చారి తదితరులు పవన్ కుమార్ చిల్లపకి పీహెచ్.డి డిగ్రీ లభించిన సందర్భంగా హార్దిక అభినందనలు తెలిపారు.



# ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా జరగాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- నగరంలోని పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటనలు....

**హన్మకొండ జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కా గా జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం నగర పరిధిలోని హన్మకొండలో గల ఏసియన్ మాల్ ప్రాంతం లో గల రెండు పడకల గదుల సమూహాన్ని, వరంగల్ 35 వ డివిజన్ లోని పుప్పాల గుట్ట ప్రాంతంలో వాటర్ ట్యాంక్ ప్రాంతంలో శానిటేషన్ తో అండర్ డక్ట్ పార్క్ ప్రాంతాల్లో చింతల్ బ్రిడ్జి ప్రాంతంలో గల ప్రజా మరుగు దొడ్లను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేలా చూడాలని, 35 వ డివిజన్ పుప్పాలగుట్ట ప్రాంతంలో పర్యటించి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో సిబ్బంది ఫేస్ అటెండెన్స్ ను కమిషనర్ పరిశీలించారు. పారిశుద్ధ సిబ్బంది తో ప్రత్యక్షంగా మాట్లాడిన కమిషనర్ క్షేత్ర స్థాయిలో విధుల నిర్వహణ ను నిర్వహించే తీరు తో పాటు భోజనం ఒక పూట సరిపోతుందా? రెండు పూటలు అందించాలా? అని అడిగి తెలుసుకున్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఇది ప్రాంతంలో అమృత పథకంలో భాగంగా నిర్మించిన పార్క్ ను అండర్ గ్రౌండ్ డక్ట్ ను కమిషనర్ పరిశీలించారు. శివనగర్ లో అసంపూర్తిగా నిర్మాణం లో ఉన్న డక్ట్ ను పరిశీలించిన కమిషనర్ వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. బాలసముద్రం ప్రాంతంలో ఉన్న రెండు పడకల గదుల సమూహాన్ని పరిశీలించిన కమిషనర్ ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగిన బుషేష్ ను తొలగించా లని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి డి ఈ లు రాజ్ కుమార్ రంగారావు ఏ ఈ హబీబ్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు.



కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంపెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అను బంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబు తున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపె నీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మాను కోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగు తున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది.

## డిస్ట్రిబ్యూటర్లకు నీరు విడుదల

- పయ్యావుల సోదరుల ఆదేశాలు



**ఉరవకొండ జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** ఏపీ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు సీనియర్ టిడిపి నాయ కులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు 9,10 డిస్ట్రిబ్యూటర్లకు నీరు విడుదల చేశారు. జే ఈ మహబూబ్ బాషా కాలవ సంఘము ప్రెసిడెంట్ సుంకన్న, 12 మెంబర్ రాజాల తిప్పారెడ్డి 9 TC మహేష్ తెదేపా నాయకులు రాజాల శ్రీధర్ రెడ్డి నాగేషు సుధాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ శివ హై స్కూల్ కమిటీ చైర్మన్ చిదానంద తదితరులు పాల్గొన్నారు రైతు సంక్షేమమే ప్రభుత్వధ్యేయంగా పనిచేస్తుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు..

## అత్యాధునిక పద్ధతిలో వర్ష హాస్పిటల్: డాక్టర్ శ్రీనివాసులు



**కడప జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** కడప నగరం నాగరాజ్ పేట శ్రీదేవి స్కానింగ్ సెంటర్ లో అత్యాధునిక అధునాతన పద్ధతిలో నూతనంగా నిర్మించిన వర్ష హాస్పిటల్ గురువారం పూజా కార్యక్రమాలతో డాక్టర్ శ్రీనివాసులు సతీ సమేతంగా ప్రారంభించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని రకముల వ్యాధులు చికిత్స చేయబడినన్నారు. పురిటి బిడ్డలు నుండి 12 సంవత్సరం లోపల వరకు అన్ని రకముల వ్యాధులకు చికిత్స చేయకూడదని తెలిపారు. అత్యాధునిక పరికరాలతో ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉందని చెప్పారు అత్యవసర కేసులను 24 గంటలు చికిత్స అందిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: డీఈఓ సుబ్రమణ్యం



**రాయచోటి జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం ఉదయం డైట్ మైదానంలో 175 మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ కాలుష్యం పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో మొక్కల పెంపకం అత్యవసరమని దానికోసం ప్రతి విద్యార్థి ఒక మొక్కను పెంచవలసిన బాధ్యత ఉందన్నారు. రోజురోజుకీ భూతాపం పెరిగిపోతుందని దాన్ని తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా మొక్కలు పెంచవలసిన అవసరం ఉందన్నారు. మన ప్రాథమిక బాధ్యతలో భాగంగా ప్రతి ఇంటి చుట్టూ మొక్కలకు కొంచెం స్థలం వదిలివేసి ఇంటి నిర్మాణం చేసుకోవాలని అలాగే రోడ్ల వెంబడి , పాఠశాలల్లో మరియు బంజరు భూములలో మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. రాబోయే తరాల ఆశలని, ఆకాంక్షలని అవసరాలని తీర్చాలంటే మనం మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించి వాటి స్థానంలో సౌర శక్తి బయోగ్యాస్ లాంటి ఇంధనాలని వాడాల్సినటువంటి అవసరం ఉందన్నారు.డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు ఉషా మాధురి, గిరిబాబు యాదవ్, శ్రీనివాసులు, మోహన్ నాయక్, కలీముల్లా, శివ ప్రసాద్, ఛాత్రోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కేంద్రంలో బిజెపి రెండు రోజుల శిక్షణ శిబిరం

**యాదాద్రి జులై 31(పిసిడబ్ల్యు న్యూస్):** భారతీయ జనతా పార్టీ 2 రోజుల మండల మరియు డివిజన్ అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరం.ఈ ప్రశిక్షణ శిబిరం సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో ఏర్పాటు చేసిన శిబిరానికి గురువారం రోజు హాజరైన సూర్యాపేట జిల్లా, నియోజకవర్గ,మండలాల మరియు పట్టణ అధ్యక్షులు.

# ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళుుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి




రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.




# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.



# హైదరాబాద్‌కు మరో మల్టీప్లెక్స్

హైదరాబాద్ నగరంలో సినిమా లవర్స్ కు సినిమాలపై ప్రేమ ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతి ఏరియాలో వినోదానికి కొత్త హంగులు అద్దుతూ, ప్రేక్షకులకు ఇంటర్నేషనల్ లెవెల్ అనుభూతి ఇచ్చే థియేటర్లు రెడీ అవుతూనే ఉన్నాయి. అలాంటి క్రమంలోనే ఇప్పుడు నాచారంలో ప్రారంభమైన యూకే సినీప్లెక్స్ అన్నింటికంటే ప్రత్యేకమైనదిగా నిలిచింది. సాధారణ మల్టీప్లెక్స్‌లకి భిన్నంగా, ఈ 4 స్క్రీన్ సినీప్లెక్స్ అనేది విశేషమైన లగ్జరీతో, కొత్తదనాన్ని అనుభూతి ఇచ్చేలా కనిపిస్తోంది. ప్రేక్షకులకు మరింత ప్రీమియం అనుభూతి కలిగించాలనే ఉద్దేశంతో, యూకే సినీప్లెక్స్ సినీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. సీట్లు, రీక్లైనర్లు, కంఫర్ట్ సోఫాలు, హై ఎండ్ ఆట్మాస్ సౌండ్ మరియు లేజర్ ప్రొజెక్షన్ స్క్రీన్లు ఇవన్నీ ప్రేక్షకుడిని బయట ప్రపంచాన్ని మర్చిపోయేలా చేస్తాయి. ఒక్క సినిమా అనుభూతికే కాదు, ఫుడ్ లోనూ కొత్త రుచి ఇక్కడ కనిపిస్తుంది. లైవ్ కౌంటర్లలో వేడి వేడి పిజ్జాలు, రుచికరమైన శాండ్విచ్‌లు, డెజర్ట్‌లు అన్నీ అందుబాటులో ఉన్నాయి. సినీప్లెక్స్‌లో మాత్రమే కాకుండా, బయట ఫాయెర్‌లోనూ చాలా కొత్తదనం కనపడుతుంది. అక్కడే ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కూల్ టైమ్ స్పెండ్ చేయొచ్చు. ఇదంతా మొదలు కావడానికి మద్దతుగా నిలిచినవారు ఇండస్ట్రీలోని ప్రముఖులు. యూకే సినీప్లెక్స్‌ను హైదరాబాద్ సినీ వర్గాల్లో క్రేజీ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ లాంటి వారు ప్రారంభించారు.

# మయసభ ట్రైలర్.. రైజ్ ఆఫ్ ది టైటిన్స్..!

టాలీవుడ్ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ దేవా కట్ట నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా మయసభ. ఈ సినిమాను డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేస్తున్నారు. సోనీ లివ్ లో ఈ సినిమా ఆగష్టు 7 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. స్నేహితులుగా ఉన్న ఇద్దరు లీడర్స్ మధ్య మొదలైన రాజకీయ ఆట ఎలా మారింది అన్నదే ఈ మయసభ కథ. ఆది పినిశెట్టి, చైతన్య రావు లీడ్ రోల్స్ లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. మయసభ గట్టిగా సౌండ్ చేసేలా.. ఆమధ్య వచ్చిన టీజర్ తోనే మయసభ ఇదేదో గట్టిగా సౌండ్ చేసేలా ఉందనిపించింది. ఇక ఆ అంచనాలను ఇంకాస్త పెంచుతూ మయసభ ట్రైలర్ వచ్చింది. ఈ ట్రైలర్ చూస్తే ఇంకాస్త డీటైల్స్ ఇచ్చాడు డైరెక్టర్ దేవా కట్ట. ఇద్దరు స్నేహితులు రాజకీయ శత్రువులుగా ఎలా మారారు అన్న కథతో ఈ మయసభ సినిమా వస్తుంది. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి వస్తుంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ వచ్చాడు. దేవా కట్టతో రిపబ్లిక్ షూటింగ్ టైం విషయాలను పంచుకున్నారు తేజ్. దేవా కట్ట వర్కింగ్ స్టైల్ గురించి శ్రీకాంత్ అయ్యంగార్ ఐతే టార్చర్ గురించి చెప్పాడు. మయసభ ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఈ




మూవీని ఓటీటీ రిలీజ్ ఎందుకు చేస్తున్నారో కానీ థియేట్రికల్ స్టఫ్ ఉన్న స్టోరీగా ఉంది. రియల్ లీడర్స్ ని పోలి ఉన్నట్టుగా.. ఆది పినిశెట్టి, చైతన్య రావు ఇద్దరికీ మంచి పవర్ ఫుల్ రోల్స్ పడ్డాయి. దేవా కట్ట్ స్టోరీ టెల్లింగ్ గురించి తెలిసిందే. ప్రస్థానం సినిమా ఇప్పటికీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఆ డైరెక్టర్ నుంచి వస్తున్న సినిమా కాబట్టి అంచనాలు బాగున్నాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు రియల్ లీడర్స్ ని పోలి ఉన్నట్టుగా చెబుతున్నారు. ఐతే తప్పకుండా ఈ మూవీ సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని అర్ధమవుతుంది. దేవా కట్ట నుంచి ఆఫ్టర్ గ్యాప్ వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై మంచి బజ్ ఉంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో ఆయన చేసే సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయి. సో మయసభ ఎలా ఉంటుందో చూడాలి.



# తనను తిట్టేవాళ్లపై అనసూయ బ్రహ్మాస్త్రం

అవును.. ట్రోలర్స్ పైకి యాంకర్ అనసూయ బ్రహ్మాస్త్రం విసిరారు. విమర్శకులపై ఇది ఎదురే లేని అస్త్రం. కోపం లేకుండా స్పష్టంగాఅంటూ సూటిగా గుండెల్లోకి దూసుకెళ్లే ఒక నోట్ రాసారు. ధైర్యంగా ఉంటే అది అగౌరవమా..? అభిరుచికి తగ్గ దుస్తులు ధరించడం తప్పు అవుతుందా? అని సూటిగా సుత్తి లేకుండా ప్రశ్నించారు. తన గురించి తన కట్టు, బొట్టు, దుస్తుల గురించి విమర్శించే వారిపై ఎలాంటి దూషణలకు దిగకుండా నింపాదిగా, పద్ధతిగా చెప్పాల్సినది చెప్పారు అనసూయ. తాజాగా ఇన్ స్టా మాధ్యమంగా అనసూయ రాసిన నోట్ బ్లాస్ట్ అయింది. తన దుస్తుల ఎంపిక విషయంలో, గ్లామర్ ఎలివేషన్ విషయంలో ప్రజలను తీర్పు చెప్పవద్దని కోరుతూ, తనను లక్ష్యంగా చేసుకునే బదులు తేడాలను ఎలా అంగీకరించాలో నేర్చుకోవాలని అనసూయ సూచించారు. %--%ఇటీవల మౌనంగా ఉంటున్నాను. కానీ దీనికి భిన్నంగా స్పష్టంగా, కోపం లేకుండా మాట్లాడాల్సి వస్తోంది%--% అని అన్నారు. సోషల్ మీడియా ఛానెల్‌లలో తిరుగుతున్న కొందరు మహిళా స్పీకర్లు తనను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారని అన్నారు. వారెవరో నాకు తెలీకపోయినా నా వ్యక్తిగత విషయాలను స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. నేను ఒక స్త్రీని.. భార్యను.. ఇద్దరు పిల్లల తల్లిని. అయినా నేను నా వ్యక్తిగత అభిరుచికి తగ్గ దుస్తులనే ధరిస్తాను. గ్లామర్ - స్టైల్ -ఆత్మవిశ్వాసం ఎల్లపుడూ నా ఐడెంటిటీని ప్రతిబింబిస్తాయి. ఇది తల్లిగా ఉండటానికి సరిపడదని కొందరు నమ్ముతారు. అయినా ఇది నా ప్రశ్న... తల్లి కావడం అంటే మన నిజమైన స్వభావాన్ని వదులుకోవడమా? నా కుటుంబం - నా భర్త-పిల్లలు.. నేను ఎలా ఉన్నా ప్రేమిస్తారు. వారు నాపై తీర్పు చెప్పరు.. నాకు మద్దతు ఇస్తారు. ఇది చాలా ముఖ్యం. కొందరు ఈ స్థాయిలో బహిరంగంగా ఉండటానికి అలవాటు పడకపోవచ్చు.. అయినా ఎవరి ఎంపికను కూడా తప్పు పట్టవద్దు అని సూచించారు. తన కుమారులు తనను నమ్మకంగా, దయగా, గౌరవంగా, సిగ్గు పడాల్సిన అవసరం లేని మహిళగా చూస్తున్నారని అనసూయ పేర్కొన్నారు.

# మనమే కొట్టినాం :రష్మిక ట్వీట్




విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో - అన్ని ఈ టీ-÷-వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె-క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.